# భక్తుల్లో భగవంతుని చూస్తూ సేవలు

## -టిటిడి బోర్డుసభ్యులుగా ముగ్గురు ప్రమాణం



తిరుమల,ఆగస్టు27(ప్రభాతవార్తప్రతినిధి:

ఏడుకొండలవాడ గోవిందా...అంటూ తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత మెరుగ్గా, సేవాభావంతో సేవలందించే అవకాశం తమ అదృష్టమని ముగ్గురు బోర్డు సభ్యులు తెలిపారు. టిటిడి బోర్డు సభ్యులుగా నియమితులైన తుడ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ ఎక్స్అఫీషియో సభ్యుడిగా, సుదర్శన్ వేణు, నెరుసు నాగసత్యం ప్రమాణస్వీకారం చేశారు.






తిరుమలలో ధ్వజస్తంభం వద్ద మొక్కులు తీర్చుకుంటున్న సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధానన్యాయమూర్తి ఎన్వీ రమణ

## జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి

# సర్వం సిద్ధం



ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, కలెక్టర్

నగరి, ఆగస్టు 27 ప్రభాతవార్త:

నేడు జగనన్న విద్యా దీవెన ఏప్రిల్, జూన్ 2023 త్రైమాసిక లబ్ధిని నగరి నుంచి రాష్ట్ర స్థాయి కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. ఈ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. సభా వేదిక, హెలిప్యాడ్ వద్ద పటిష్టంగా గ్యాలరీల నిర్వహణ, తాగునీటి సదపాయం తదితర ఏర్పాట్లు, గ్రీన్ రూమ్‌తోపాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. బహిరంగ సభ వద్ద, హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న పనులను మంత్రులు డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక, యువజనాభివృద్ధిశాఖ మంత్రి రోజా, రాజంపేట చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి, వెంకట మిధున్‌రెడ్డి, ఎన్.రెడ్డెప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప, శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి పర్యటనల ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్సీ రఘురాం, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రహ్మణ్యం, జిల్లా జాయింట్‌కలెక్టర్ పి.శ్రీనివాసులు, సత్యవేడు శాసన సభ్యులు ఆదిమూలం, డీఆర్‌వో ఎన్.రాజశేఖర్‌లు పరిశీలించారు. బహిరంగ సభ వద్ద ఎల్ఈడీ స్క్రీన్, భారీ కేడింగ్, సీటింగ్, అరెంజ్‌మెంట్, సభకు వచ్చే ప్రజలకు తాగునీటి వసతి శానిటేషన్ ఏర్పాట్లను పరిశీలించారు.

# వేడెక్కిన రాజకీయం

## - జిల్లాలో అనధికార ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వైకాపా, తెలుగుదేశం పార్టీలు
## - ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎత్తులు, పైఎత్తులు

చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో జిల్లాలో రాజకీయం వేడెక్కింది. రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన అధికార వైకాపా, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు అప్పుడే జిల్లాలో అనధికారికంగా ఎన్నికల ప్రచారంను ప్రారంభించేశాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన పేరిట జిల్లాలో పర్యటించి వెళ్ళారు. ఈయన జిల్లాలో పుంగనూరు, పలమనేరు, చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉత్తేజపరచి వెళ్ళారు. ఈ క్రమంలో ఇప్పుడు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వంతు వచ్చింది. చిత్తూరు జిల్లా నగరిలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం జగనన్న విద్యాదీవెన కార్యక్రమం ప్రారంభోత్సవానికి హాజరు కానున్నారు. చిత్తూరు జిల్లాలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వుండగా అందులో ఒక్క కుప్పం మినహా మిగిలిన ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు అధికార వైకాపా చేతిలో వున్నాయి. కుప్పం నుండి ప్రతిపక్ష నేత, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాను క్లీన్ స్వీప్ చేయాలని అటు అధికార వైకాపా, ఇటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పంను చేజిక్కించుకోలేక పోయామని, 2024 ఎన్నికల్లో కుప్పంలో పాగా వేసి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొంటున్నారు. కుప్పం నియోజకవర్గంలో సైతం అప్పుడు రాజకీయం వేడెక్కింది. ఇరు పార్టీలు ఇప్పటి నుండి ఎన్నికలను దృష్టిలో వుంచుకొని కార్యకలాపాలు సాగిస్తున్నారు. పుంగనూరు నుండి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడ ఎలాగైనా పాగా వేయాలని తెలుగుదేశం పార్టీ చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలితాలు ఇవ్వడం లేదు. ఇక పలమనేరు నుండి ఎమ్మెల్యే వెంకటగౌడు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఇక్కడ నుండి ఈ సారి ఎలాగైనా పార్టీ జెండాను ఎగురవేయాలని మాజీ మంత్రి అమరనాధరెడ్డి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చిత్తూరు నుండి వైకాపా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఈ సారి ఎలాగైనా ఈ స్థానంను చేజిక్కించుకోవాలని తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీని సైతం ఆ పార్టీ నియమించకపోవడంతో ఇక్కడ ప్రస్తుతం అధికార వైకాపా బలంగా వుంది. ఇక జిడినెల్లూరు నుండి డిప్యూటీ సిఎం నారాయణస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ స్థానంను ఎలాగైనా ఈ సారి దక్కించుకోవాలని నిర్ణయించిన ప్రతిపక్ష తెలుగుదేశం డాక్టర్ థామస్‌ను నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా నియమించింది. ఈయన ఇప్పటికే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి కార్యకర్తలకు అందుబాటులో వుంటున్నారు. ఈ పరిస్థితుల్లో వైకాపా ఈ స్థానంను నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వుంటుందని పార్టీ శ్రేణులు పేర్కొంటు న్నారు. పూతలపట్టు నియోజకవర్గం నుండి ప్రస్తుతం వైకాపా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఈ స్థానంను ఎలాగైనా దక్కించుకోవాలని తెలుగుదేశం పార్టీ ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జీగా మురళీమోహన్‌ను నియమించింది. మరోవైపు నియోజకవర్గ సెంటిమెంట్ మేరకు మరొక కొత్త అభ్యర్ధిని ఎన్నికల బరిలో నిలిపి మళ్ళీ ఈ నియోజకవర్గంను కైవసం చేసుకోవడానికి వైకాపా సీనియర్ నేతలు అభ్యర్ధి వెతుకులాటలో పట్టారు. మరోవైపు తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జీ మురళీమోహన్ సైతం మారే అవకాశాలు వున్నాయని ప్రచారం జరుగుతుంది. ఇక నగరి నుండి మంత్రి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ స్థానంను కైవసం చేసుకోవడానికి ఇరు పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

## నేడు నగరికి సిఎం వైఎస్ జగన్



చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం నగరిలో పర్యటించనున్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉదయం 10.15 గంటలకు నగరి కీలపట్టు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకొంటారు. అక్కడి నుండి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 10.45 గంటలకు సభావేదిక, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శిలాఫలకాల ఆవిష్కరణ, జగనన్న విద్యాదీవెన లబ్దిని లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.25 గంటలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నగరి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకొని అక్కడి నుండి రేణిగుంట విమానాశ్రయంకు వెళ్తారు.

## తెలిసీతెలియక దోషాలు విముక్తికోసం

### పవిత్రంగా పవిత్రోత్సవాలు ప్రారంభం





తిరుమల,ఆగస్టు27 ప్రభాతవార్తప్రతినిధి:

దేవదేవుని ఆలయంలో నిత్యం అర్చకులు, భక్తులు, అధికారులచేత తెలిసీతెలియక చేసిన దోషాల నివృత్తికి జరిపించే పవిత్రోత్సవాలు ఆదివారం ఆగమోక్తంగా మొదలయ్యాయి. మూడురోజులు జరిగే ఈ ఉత్సవాల్లో ఆదివారం తొలిరోజు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.

## శ్రీనివాస సేతు తది దశ పనులను పరిశీలించిన కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 27, ప్రభాతవార్త



తిరుపతి నగరంలోని శ్రీనివాస సేతు తుది దశ పనులను ఆదివారం నగర పాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా మూడవ సెగ్మెంట్‌ను ఆదివారం పెట్టడ్డంతో శ్రీనివాస సేతుపై పూర్తి స్థాయిలో సెగ్మెంట్లు ఏర్పాటు పూర్తి అయినట్లేనని ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామికి సూచనలు చేసారు. ఆ తరువాత వారంలోపు స్ట్రేషింగ్ పనులు పూర్తి చేసి తారు రోడ్డు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీనివాస సేతు తుది దశ పనులు పూర్తి అయ్యేంత వరకు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎఈ మోహన్‌కి కమిషనర్ సూచించారు. వచ్చే నెల 18 లోపు ఈ పనులు పూర్తి చేసి మొత్తం శ్రీనివాస సేతు ప్రాజెక్టుని 18వ తేది ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఆమెతో పాటు ఏఈకాం ప్రతినిధి బాలాజీ,పాల్గొన్నారు.

# గణనీయంగా కాలసర్పదోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ, రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా శని,ఆది,సోమ,మంగళవారాల్లో ఈ పూజలను భక్తులు రాహుకాల సమయంలో జరిపించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం అమావాస్య ఘడియలు కావటంతో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. సుమారు 4వేల పూజలు జరిగాయి, ఇక ఉదయం నుంచి పాతికవేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు దేవస్థానం రికార్డు చేసింది. కంచుగడప వద్ద పాలకుల నిఘాతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు బాగా అమ్ముడు పోయాయి.ఇక శనివారం సాయంత్రం నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. శనివారం ప్రత్యేక దర్శన టిక్కెట్లు రూ.200లు చెల్లించి 1375 మంది, రూ.50లటిక్కెట్లకు చెల్లించి 782 మంది కొనుగోలు చేసి ప్రవేశించారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా గణనీయంగా జరిగాయి. రూ.500ల టిక్కెట్ల ద్వారా 2375 మంది, రూ.750టటిక్కెట్లు ద్వారా 1094, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసి 233, రూ.2500 టిక్కెట్లు కొనుగోలు చేసి 203 మంది, రూ.5వేల టిక్కెట్లు ద్వారా విఐపిలు 70 మంది పూజలు జరుపుకున్నారు. రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద పూజలు జరిపించారు. కాగా అభిషేకాలు 122 మందిని అనుమతించారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 23 జరిగాయి. 124 అభిషేకాలు జరిగాయి. ప్రసాదాలు 26వేలు అమ్ముడు పోయినట్లు దేవస్థానం జారి చేసిన సమాచారంలో పేర్కొన్నారు.

**ఆలయ ఇఓ ఆకస్మిక తనిఖీలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా ఆదివారం ఇఓ సాగర్‌బాబు ఆకస్మిక తనిఖీలుజరిపారు. పరిపాలనపై వస్తున్న విమర్శలు,ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న ఇఓ సాగర్‌బాబు పరిపాలనలో కొరడా ఝుళిపిస్తున్నారు.ఆదివారం నాలుగుగోపురాలు, పార్కింగ్ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ విభాగంతో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను దళారీల సంచారాన్ని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న భక్తులు

# వైభవంగా అగ్నిగుండ ప్రవేశం





పుత్తూరురూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా(తిరుణాళ్లు) వైభవంగా అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఉదయం కల్పవృక్ష వాహనంపై అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతగా పుత్తూరు విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఉత్సవం కార్యక్రమాన్ని పుత్తూరు రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వేపాకు చేత పట్టుకుని ఏడు బావుల్లో స్నానం మాచరించి అనంతరం కార్వేటినగరం రోడ్డులోని ప్రవేశం చేసే భక్తులు చేరుకున్నారు. మంచినీళ్ళగుంట వద్ద పసుపు బట్టలు ధరించి పూలమాలను ధరించి అగ్నిగుండ ప్రవేశానికి బయలుదేరారు. ముందుగా గెరిగెను వివిధ పుష్పాలతో అలంకరించి పూజలుచేసి మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా గెరిగె అగ్నిగుండ భక్తులతో పాటు దేవాలయానికి చేరుకున్నారు. దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో తూర్పు భాగంలో అమ్మవారిని నిలిపి అమ్మవారికి అగ్నియుడి గట్టి అగ్నిగుండంలో నిమ్మపండుతో పాటు పుష్ప గంధమును పరీక్షించి ఆ తరువాత భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానికి ఉభయ దాతగా ఈశ్వరాపురం ప్రముఖ శల్య వైద్యులు సూరపురాజు ప్రతాప్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యంరాజు, క్షత్రియ ఈశ్వరాపురం ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు, పాలక మండల సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే అగ్నిగుండ ప్రవేశం అనంతరం కుంభాగ్రహం నుంచి అలుగును పరిగ్రహించుట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం దేవస్థానం(కోవిల్ కార్ల ద్వారా) నిర్వహించారు. పుత్తూరు ఏపీఎస్ ఆర్టీసీ పుత్తూరు డిపో ఆధ్వర్యంలో సూర్యప్రభ వాహనంపై స్వామి, అమ్మవార్లను అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి

# ముఖ్యమంత్రి విశేష కృషి

### మంత్రి పెద్దిరెడ్డి

నగరి, ఆగస్టు 27 ప్రభాతవార్త:

విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి పలు సంస్కరణలు చేపట్టి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక, భూగరభ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 28న జగనన్న విద్యా దీవెన ఏప్రిల్, జూన్ 2023 త్రైమాసిక లబ్ధిని ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా చిత్తూరు జిల్లా నగరి నుంచి లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆదివారం బహిరంగ సభ, హెలిప్యాడ్ వద్ద శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి రోజా, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త ఎమ్మెల్సీ రఘురాం, జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డిలతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా అందరితో సమావేశమైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను అందరూ సమన్వయంతో విజయవంతం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నగరి నియోజకవర్గ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. ఎన్నికల హామీలను 99 శాతం పూర్తి చేశామని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రిపని చేస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగాప్రభుత్వం అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు తదితర కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, తంబళ్ళపల్లి, సత్యవేడు శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఆదిమూలం, డీఆర్‌వో ఎన్.రాజశేఖర్, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీసీఈవో ప్రభాకర్‌రెడ్డి, డీపీవో లక్ష్మమ, డీపీఎంవో షణ్ముగం, నగరి, కుప్పం ఆర్డీవోలు సృజన, శివయ్య, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాపానాయుడుపేటలో

4లో

## భక్తి శ్రద్ధలతో పేట అగ్నిగుండ ప్రవేశం



## వివాహిత ఆత్మహత్య



చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:

చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శరవణపురంలో ఆదివారం వివాహిత గీత(30) తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. చిత్తూరు శరవణపురంకు చెందిన గీత, చిట్టిబాబులు భార్యభర్తలు. వీరి కాపురంలో మనస్పర్థలు రావడంతో గీత క్షణికావేశంలో ఆదివారం ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నదాతల జేబులకు చిల్లు

కోట,ఆగస్టు 27 ప్రభాతవార్త

సామమెరిగి సాగు చేస్తే పెట్టుబడి ఆదా తో పాటు మంచి దిగుబడిలు పొందేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం భూసారు పెంపునకు దోహపడే సూక్ష్మ పోషకాలు జింక్, బోరాన్, జిప్సమ్ పంపిణీ నిలిచింది.తప్పనిసరి పరిస్థితుల్లో ప్రవేటు దుకాణాల్లో కొనుగోలు చేయడంతో పెట్టుబడి భారం అధికమవుతోందని కర్షకులు వాపోతున్నారు. తెదేపా ప్రభుత్వ హయంలో కొన్ని ఉచితంగా ఇవ్వడంతో పాట మరి కొన్ని రాయితీపై పంపిణీ చేసే వారు తద్వారా కొంత భారం తగ్గేది.వరి వేరు వేనగ పంటలను సాగు చేస్తున్నారు. వరిలో జింక్ లోపం ఉంటే ఆకుల మధ్య భాగం పసుపు రంగులోకి మారి మొక్క గిడస బారి ఎదుగుదల ఉండదు. ఈ కారణంగా ఎకరానికి సుమారు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల వరకు దిగుబడి తగ్గుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూత ధశలో బోరాన్ కీలకగా పని చేస్తుంది.ఆకుల్లో తయారయ్యే ఆహారాన్ని మొక్కలోని అన్ని భాగాలకు చేర వేస్తుంది. దీంతో ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయి. వైకాపా ప్రభుత్వం సూక్ష్మ పోషకాల పంపిణీకి మంగళం పలకడంతో బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు వద్ద 10 కిలోల జింక్ సల్ఫెట్ రూ 500 కు కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. తద్వారా పెట్టుబడులు పెరిగి ఆర్దిక భారమవుతోందని అన్న దాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పందుల ..గుం 'పులై' !

కోట,ఆగస్టు 27 ప్రభాతవార్త

కోట మండలం చెందోడు, కోట, గూడలి, ప్రకాశం కాలనీల్లో పందులకు నిలయాలుగా మారాయి. చెత్త కుప్పలు వ్యర్ధాలను చిందరవందర చేస్తుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు హడలిపోతున్నారు.దీంతో పారిశుద్యానికి పందులు పెనుసవాలుగా మారుతున్నాయి. ఇళ్లల్లోకి వచ్చేస్తూ హడలుగొడుతున్నాయి...చిన్నారుల పై ఎక్కడ దాడులు చేస్తాయోనని ఆందోళన పడాల్సి వస్తోందంటూ నిత్యం భయపడుతున్నారు. పెంపకందార్లతో సమావేశాలు పెట్టి వాటిని ఇతర ప్రదేశాలకు తరలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.కోట ఆర్టీసీ బస్టాండులో మురిపోయిన కూరగాయాలను అక్కడే వేస్తుండటంతో వాటి కొరకు పందులు అక్కడ కు చేరుతున్నాయి దీంతో ఆర్టీసీ బస్టాండు కు రావాంటేనే ప్రయాణీకులు భయపడుతున్నారు.చెందోడులో అయితే ఇక చెప్పనక్కలేదు.నిత్యం రాత్రినక,పగలనక ఇళ్ల మధ్యలోని సంచారిస్తుంటాయి. పందులు వలన మెదడువాపు వ్యాదులు సోకాతాయని మరో వంక ప్రజలు భయపడుతున్నారు. పందులపెంపకదార్ల పై అధికారులు కఠిన చర్యలు తీసుకొవాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కొరుతున్నారు.

## సీనియర్ నేత సిఆర్ రాజన్‌కు అభినందన వెల్లువలు

తిరుచానూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త



తిరుచానూరు మాజీ సర్పంచ్, సినీనిర్మాత, వన్నెకుల క్షత్రియ సంఘం రాష్ట్ర కోశాధికారి, సిఆర్ రాజన్ టిడిపిలోచేరిన శుభ సందర్భంగా వారి నివాసం వద్ద ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. తిరుచానూరు, తిరుపతి, చిత్తూరు, శ్రీకాళహస్తి, నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించుకుని అభినందనలు వెల్లువేత్తాయి. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ నాయకులతో కలిసి గజమాలతో సత్కరించారు. టిడిపి నాయకులు అలిమినేని మధు, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి, నాయకులు సల్మాన్ రాజు, మునిరత్నం రెడ్డి, హరిరామ్, కలీం, శివ, సాయి రాయల్, వాసు, జీవన్, సురేష్ కలిసి దుస్సాలువతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తమ నాయకుడు చేరికతో ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి శ్రేణులో నూతన ఉత్సాహం వెలువిరిసింది. ముఖ్యంగా తిరుచానూరు టిడిపి శ్రేణుల్లో అవదులు లేని ఆనందంతో రాజకీయం రసవత్తరంగా మారుతుందని చెప్పుకోవడం విశేషం.

## కారుతో సహా 55వేల విలువ చేసే కర్ణాటక మద్యంసీజ్

కుప్పంరూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త



మండలంలోని అత్తూరు గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారుతో సహా 55వేల విలువ చేసే కర్నాటక మద్యం పట్టుబడినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఆదివారం అత్తూరుకు చెందిన సుధాకర్ అనే వ్యక్తి కారు '(కెఎ01ఎంఇ4620)లో కర్ణాటకకు చెందిన బీర్లు, టెట్రాప్యాకెట్లు, క్వార్టర్ బాటిళ్ల మొత్తం 55760రూ.ల విలువ చేసే మద్యం బాటిళ్లను తరలిస్తున్నాడన్నారు. అయితే కారును నిలపగా డ్రైవర్ అయిన సుధాకర్ పారిపోయాడన్నారు. కారుతో సహా మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బాలరాజు జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరం

శాంతిపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త

మండలంలోని రాళ్లబూదుగూరుకు చెందిన ప్రముఖ రచయిత, కవి బూదుగూరు బాలరాజు జ్ఞాపకార్థం ఆదివారం రాళ్లబూదుగూరు జడ్పీహైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. బెంగళూరు శారద కంటి ఆస్పత్రి, సాయిమాతా సేవా ట్రస్ట్‌ల సహకారంతో జరిగిన ఈ శిబిరంలో 130మందికి ఉచితంగా కంటి పరీక్షలు జరిపి 36మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. అంతకుముందు స్థానిక రామాలయంలో జరిగిన సంస్మరణ సభలో ప్రముఖ సినీ రచయిత త్యాగరాజు మాట్లాడుతూ బూదుగూరు బాలరాజు కళామతల్లి ముద్దుబిడ్డ అని ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆయన మృతిచెందడం విచారకరమన్నారు. రాళ్లబూదుగూరు చరిత్ర అనే పుస్తకం రచించి తమ స్వగ్రామం గొప్పతనాన్ని చాటిన వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు డిఎన్ జగదీష్‌బాబు, స్థానికులు ఎంఆర్ నారాయణ, చిత్తూరు శరత్ చంద్ర, బెంగళూరు నారాయణమూర్తి, శివయ్య, బిఎం కుమార్, బసవరాజు, నాగరాజు, రోహిత్, కమలేష్, వినీత, శ్రీదేవి పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో కెడిసి విద్యార్థుల ప్రతిభ

కుప్పం, ఆగస్టు 27ప్రభాతవార్త



తిరుపతి ఎస్వీయు విడుదల చేసిన ఆరో సెమిస్టర్ డిగ్రీ పరీక్షల ఫలితాల్లో కుప్పం డిగ్రీ కాలేజ్ విద్యార్థు లు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు.బికాం(సిఎ)లో జీవిత 9.02పాయింట్లు, నఫీసా 8.99, ప్రణీత 8.89పాయింట్లు సాధించారన్నారు. బిబిఎలో శ్రావ్య 8.70,సౌఖ్య 8.58, రోహిత్‌కృష్ణ 8.53పాయిం ట్లతో కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. ఈసందర్భంగావిద్యార్థులనుఛైర్‌పర్సన్‌శాంత నాగరాజ్,ప్రిన్సి పాల్‌సు ధారాణి,అధా ్యపకులు అభినందించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

– తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా॥ సురేష్‌బాబు

– వైకాపా నుంచి 26కుటుంబాలు తెదేపాలో చేరిక !!

కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, కుప్పం తెదేపా విస్తరణ కమిటీ కన్వీనర్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం గుడుపల్లె మండలం పెద్దపర్తికుంట గ్రామంలో వైకాపాకు చెందిన 26 కుటుంబాలు తెదేపాలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కుప్పంలో 35 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబు చేసిన అభివృద్ధే నేటికి కూడా కుప్పంలో కన్పిస్తోందన్నారు. రోడ్లు, పాఠశాలలు, తాగునీటి ట్యాంకులు, ఆస్పత్రులు, అన్ని మౌలిక వసతులు కల్పించారన్నారు. అయితే నేడు వైకాపా నేతలు కుప్పానికి చంద్రబాబు ఏమీ చేయలేదని చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని జనం నమ్మరని పేర్కొన్నారు. వైకాపా నేతలు తామేం చేశారో చెప్పుకోవాల్సి ందిపోయి చంద్రబాబుపై విమర్శలు చేయడం ఆయన కుప్పానికి ఏమీ చేయలేదనడం హాస్యాస్పదమన్నారు. ఎమ్మెల్సీ భరత్ ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రిని చేస్తామని చెబుతున్నారని అదే ఇప్పుడు మంత్రిని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కుప్పం ప్రజలు చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. కుప్పంలో లక్ష మెజార్టీ సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో పార్టీ కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, హేమాంబరగౌడు, రామచం ద్ర, వెంకటరమణబాబు, రాజారా ం,జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కాలువల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటాం

–ఛైర్మన్ అలీంబాషా

పుంగనూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :



పట్టణంలో పారిశుద్యం ప్రవహించే కాలువల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటామని, కాలువలు శుభ్రంగా ఎటువంటి చెత్తాచెదారాలు లేక,మురుగునీరు ప్రవహించేందుకు ఎపుడూ సిద్ధంగా ఉంచాలని ఛైర్మన్ అలీంబాషా సూచించారు. ఆదివారం పట్టణంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య సారథ్యంలో రాజకాలువల శుభ్రం, దీనికి అనుసంధానంగా ఉన్న పెద్దకాలువల పూడిక తీసివేత కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఛైర్మన్ మాట్లాడుతూ కాలువలలో చెత్తపారబోసేలా గతంలో పరిస్థితులు ఉండేవని, సంఘాల ద్వారా ఇపుడు ప్రజలలో చైతన్యం తీసుకురావడం ద్వారా కాలువలలో చెత్త ఎవరూ వేయడం లేదన్నారు. అయితే ప్రజలు తమ ఇండ్ల వద్ద, దుకాణాల వద్ద ఉన్న గుంతలను పూడు ్చకోవాలని, అపరిశుభ్రంగా ఉన్న పరిస్థితులు మెరుగుపరచుకోవాలన్నారు. దీనికి తోడు ఎంబిటి రోడ్డు వెంబడి పదిమీటర్ల వెడల్పుతో రోడ్డు వస్తున్నందున కాలువలు మరింత ఆధునీకరిం చబడుతాయన్నారు. కార ్యక్రమంలో మేస్త్రీలు మురళీకృష్ణతో పాట పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు

## గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం

కాణిపాకం, ఆగస్టు 27 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ది వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తుడు ఆదివారం 1.50 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు బెంగుళూరుకు చెందిన జయప్రకాష్ అనే భక్తుడు 1.50 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొత్తాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంగంపల్లెలో మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

తవణంపల్లె, ఆగస్టు 27 ప్రభాతవార్త:



మండలంలోని వెంగంపల్లె గ్రామంలో మాజీ సైనికుడు దివంగత ఎం.లాల్ బహుదూర్ రెడ్డి జ్ఞాపకార్థం ప్రముఖ పారిశ్రామికవేత్త, అర్ధగిరి ఆలయ మాజీ ఛైర్మన్ పైమాఘం సుగుణాకర్‌రెడ్డి తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. మాజీ సైనికుడు దివంగత ఎం.లాల్ బహుదూర్ రెడ్డి జ్ఞాపకార్థం గ్రామస్థుల కోరిక మేరకు పైమాఘం సుగుణాకర్‌రెడ్డి సుమారు ఐదు లక్షల రూపాయల తన సొంత నిధులు వెచ్చించి మినరత్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈప్లాంట్‌కు పూజలు నిర్వహించి సుగుణాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీటి ద్వారా అంటువ్యాధులను నివారించడంలో భాగంగా సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు వెంగంపల్లె గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు నియోజవర్గ పరిధిలోని తవణంపల్లె, బంగారుపాళ్యం, ఐరాల, పూతలపట్లు మండలాల్లో సుమారు 50 లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తవణంపల్లె, ఐరాల మండల వైకాపా కన్వీనర్‌లు సిద్దంపల్లె హరిరెడ్డి,బుజ్జిరెడ్డి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రాజేశ్వరమ్మ, మండల వైకాపా నాయకులు తడకర మధుకుమార్, కరీం, అరగొండ కిషోర్‌కుమార్‌రెడ్డి, సురేష్‌బాబురెడ్డి, కామాలూరు పూర్ణ, సందీప్‌రెడ్డి, పార్థసారధిరెడ్డి, విజయభాస్కర్, నిర్మల, హరిప్రసాద్‌రెడ్డి, సుకేష్‌రెడ్డిలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## నేదురుమల్లికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిపి మధురెడ్డి

వాకాడు, ఆగస్టు 27, ప్రభాతవార్త



రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయ కర్త నేదురుమల్లి రామ కుమార్ రెడ్డిని ఆదివారం వాకాడులో మాజీ ఎంపిపి, జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి, దువ్వూరు మధుసూధన్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సన్మానించారు. తనపై ఉన్న నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు సూధన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకాడు సొసైటీ ఛైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, మూలపడవసర్పంచిఎం.కిషోర్,తూపిలి సర్పంచి, మధుసూధన్ రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.

## ఐ.గోపాల్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

కోట, ఆగస్టు 27 ప్రభాతవార్త



జెఎన్‌టియు మాజీ వైస్ ఛాన్సలర్, ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి మాజీ ఛైర్మన్ దివంగత డాక్టర్ ఐ.గోపాల్‌రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఐ.గోపాల్‌రెడ్డి 6వ వర్ధంతిని పురస్కరించుకొని కళాశాలలో గోపాల్‌రెడ్డి కాంస్య విగ్రహానికి విజయకుమార్‌రెడ్డితో పాటు అన్ని విభాగాధిపతులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ 1979లో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి తొలి ప్రిన్సిపాల్‌గా ఐ.గోపాల్‌రెడ్డిని నియమించారని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి గోపాల్‌రెడ్డి కృషి మరువలేనిదన్నారు. 30 సంవత్సరాలకు పైగా సాంకేతిక విద్యాబోధన పరిపాలన నిర్వహణ చూస్తూ ప్రిన్సిపాల్‌గా, డైరెక్టర్‌గా, వైస్ ఛాన్సలర్‌తో పాటు పలు పదవులను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కళాశాలను ప్రగతిపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.

## రామ్‌కుమార్‌రెడ్డికి అభినందనలు

కోట, ఆగస్టు 27 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి నియమించడం పట్ల నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. ఆదివారం నేదురుమల్లి రామ్‌కుమా ర్‌రెడ్డిని వాకాడులో కలిసిన తిరుపతి జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ నాయకులు మొబిన్‌బాషా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మొబిన్‌బాషా మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని అన్ని స్థానాల్లో 2024 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని చెప్పారు.

## కోటమ్మకు శ్రావణ శోభ

కోట, ఆగస్టు 27 ప్రభాతవార్త



శ్రావణ మాసం రెండో ఆదివారాన్ని పురస్కరించుకొని కోటలోని కోటమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటమ్మను విశేషంగా అలంకరించి పూజలు చేశారు. అభిషేకాల అనంతరం వివిధ మాలలతో అలంకరించారు. పరిసర గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, పల్లవ గ్రూప్ అధినేత కొడవలూరు సుబ్బారెడ్డి దంపతులు, కొడవలూరు దీపక్‌రెడ్డి, ముత్యాలమ్మ కమిటీ ఛైర్మన్ ఇంద్రసేనమ్మ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## 2024లో టీడీపీదే అధికారం

– రాష్ట్ర మహిళా నేత చక్రాల ఉష

బాలాయపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:



2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర టీడీపీ మహిళా విభాగం నాయకురాలు చక్రాల ఉష తెలిపారు. గాజులపల్లి గ్రామంలో మహాశక్తి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి రాష్ట్ర ప్రజలు చరమ గీతం పాడుతారన్నారు. టీడీపీ వారిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులపాలు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ కేసులకు భయపడమని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోటీడీపీనాయకులుమస్తాన్‌నాయుడు,రామచంద్రనాయుడుతదితరులు పాల్గొన్నారు.

## నేదురుమల్లి కుటుంబంతోనే అభివృద్ధి సాధ్యం

– వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ

వెంకటగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త:



నేదురుమల్లి కుటుంబంతోనే అభివృద్ధి సాధ్యమవు తుందని వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ తెలిపారు. జిల్లా కార్యదర్శి పదవి ఇప్పించినందు కు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వ తరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను సత్కరించారు. వెంకట గిరి నియోజకవర్గాన్ని నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అనంతరం నేదురుమల్లి రాజ్యలక్ష్మి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. వారి తనయుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిగిన పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా ఉన్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో ఆగిన ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనుకు రూ.533 కోట్లు సీఎం జగన్మోహన్‌రెడ్డికి చెప్పి మంజూరు చేయించిన ఘనత రామ్‌కుమార్‌రెడ్డిదేనన్నారు.2024లో జరగబోయే ఎన్నికల్లో రామన్నను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కూడా ఎమ్మెల్సీ కాగానే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల పర్మినెంటుకు ఎంతగానో శ్రమించి రెగ్యులర్ చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కె.సతీష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## హోరాహోరీగా సాగిన చెస్ పోటీలు

వెంకటగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త:



స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలను నర్రా విజయ్‌కుమార్ నిర్వహించారు. పోటీలలో ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను ప్రముఖ న్యాచురోపతి వైద్యులు డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్ ప్రారంభించారు. విద్యార్థుల్లో మేధోశక్తి పెంపొందించేందుకు చెస్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. హోరాహోరీగా చెస్ పోటీలు సాగాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గుండు మనోజ్‌కుమార్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

– మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్

వెంకటగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త:



అందరూ కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, సీనియర్ టీడీపీ నేత డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని రెండో వార్డులో మన ఇంటికి మన డాక్టర్ మస్తాన్ యాదవ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం మాజీ సీఎం చంద్రబాబునాయుడు మేనిఫెస్టో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రం బాగు పడాలంటే టీడీపీకి గెలిపించాలని కోరారు. ప్రజలు టీడీపీని కోరుకుంటున్నారన్నారు. ఆయన ఇంటింటికి తిరిగి మై డాక్టర్ రిలీఫ్ ఆయిల్ కిట్‌లను పంపిణీ చేశారు. భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను కూడా ఇంటింటికి తిరిగి అందజేశారు. ఆయన వెంట డక్కిలి మాజీ ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్‌నాయుడు, మురళీనాయుడు తదితరులు ఉన్నారు.

## టిడ్కో గృహాలో చేరే లబ్ధిదారులు పోలీసులకు గుర్తింపు కార్డులు సమర్పించాలి



రూరల్ సిఐ బ్రహ్మానాయుడు

గూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్మించిన టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు కొత్తవారికి అద్దెలకు ఇచ్చే ప్రజలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో అద్దెకు జేరే వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర గుర్తింపు కార్డులు, అద్దెలకు ఇచ్చే గృహ యజమానులు గుర్తింపు కార్డులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో జిరాక్స్ పత్రాలను అందజేయాలని రూరల్ ఎస్సై బ్రహ్మానాయుడు తెలిపారు. ఆదివారం టిడ్కో గృహాలను పరిశీలించి గృహాల్లో నివాసముంటున్న ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే గృహాలను అద్దెకు ఇచ్చే గృహ యజమానులు అద్దెకు నివాసముండే ప్రజలు గుర్తింపు వివరాలను అందజేయాలన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరిగిన వారికి పోలీసు శాఖ నుంచి రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ గృహాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి ఆగడాలను నియంత్రించేందుకు తమ సహాయ సహకారాలు పొందవచ్చని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు టూటౌన్ సిఐ చొరవ

టు టౌన్‌లో కొనసాగుతున్న వీధిలైట్ల ఏర్పాట్లు

వీధిలైట్ల ఏర్పాటుతో సవ్యంగా వాహనాల రాకపోకలు

గూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త



గూడూరు రెండవ పట్టణ పరిధిలో విద్యుత్ శాఖ సిబ్బంది సహాయంతో ప్రమాదాలు నివారించేందుకు టూ టౌన్ సిఐ వెంకటేశ్వర రావు చొరవ చూపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భాగంగా వీధి లైట్ల ఏర్పాటు కొనసాగుతోంది. స్థానిక ఎస్‌కెఆర్ కళాశాల వద్ద వీధిలైట్లు ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం నాయుడుపేట సిఐ వైవి సోమయ్య మాట్లాడుతూ రోడ్డు పై వాహనాలు నడిపేవారు తప్పకుండా నియమాలు పాటించాలని ఆయన తెలిపారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ మాన్ శ్రీకాంత్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

పెళ్లకూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త

పెళ్లకూరు మండలం చింతపూడి ఎంపియుపి స్కూలులో ఎస్‌జిటి ఇ.టి.కొండయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల పెళ్లకూరు మండల విద్యాశాఖ అధికారి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కొండయ్య ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఒక ప్రకటనలో సానుభూతి తెలియజేశారు.

## గ్రామాల్లో మహాశక్తి కార్యక్రమానికి అపూర్వస్పందన

తొట్టంబేడు, ఆగస్టు 27 ప్రభాతవార్త



మహాశక్తి కార్యక్రమానికి పట్టణాల్లోను, గ్రామాల్లోను అపూర్వస్పందన లభిస్తోందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షు డు గాలిమురళీనాయుడులు అన్నారు. ఆది వారం మండలంలోని పెద్దకన్నలి, బసవ య్యాపాళెం గ్రామ పంచాయతీల్లో తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫేస్టోను తెదేపా ఆదేశాలతో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఆడబిడ్డ నిధి కింద ప్రతి ఇంటిలో ఎంత మంది ఆడబిడ్డలు ఉన్నా ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.15వేలు నగదు, 18 సంవత్సరాల నుంచి 49 సంవత్సరాల వరకు మహిళలకు నెలకు రూ.1,500లు, రైతన్నలకు ఏడాదికి రూ.20వేలు, బిసిలకు ప్రత్యేక చట్టం వంటివి వివరించారు. ఇవన్నీ జరగాలంటే 2024ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని, సుధీర్‌రెడ్డిని ఎంఎల్‌ఏగా గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలిమురళీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మునిరాజనాయుడు, ప్రతాప్‌రెడ్డి, జయచంద్రనాయుడు, వెంకటసుబ్బయ్య, కమల్‌కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, సునీల్, రాష్ట్ర కార్యదర్శి రేణుకమ్మ, రమణమ్మ, శ్రీలక్ష్మి, బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో పవిత్రోత్సవాలు ప్రారంభం

శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారంరాత్రి పవిత్రోత్స వాలకు అంకురార్పణ జరిగింది. ఆలయఅర్చకులు రమణస్వామి, సదాశివయ్య, సంపత్స్వామి, బాబూ స్వామి, జయస్వామిలు అంకుర్పారణ పూజలను నిర్వహించారు. ఆలయ అవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజల హోమాలు నిర్వహించారు. స్థానిక ఆచారం మేరకు అంకుర్పారణతో పవిత్రోత్స వాలనుప్రారంభించారు. ఏర్పాట్లును ఆలయ ఇన్సె పెక్టర్ రవికుమార్‌రెడ్డి పర్యవేక్షించారు. గ్రామ పెద్దలు శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, కేశవులు రెడ్డి, డాక్టర్ నారాయణరెడ్డి, హరికృష్ణ, హరినాథ్‌రెడ్డి, విజయకుమార్ తదితరులు హాజరు కాగా పూజలు ప్రారంభమయ్యాయి.

## శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్టాండులో భద్రత ఎక్కడ?

–చొడవరం సిద్దుపై కత్తితో దాడి

శ్రీకాళహస్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్టాండులో ప్రయాణీకుల భద్రత ప్రశ్నార్ధకంగా మారింది. ఆదివారం సాయంత్రం అందరూచూస్తుండగానే ఓ గుర్తు తెలియని వ్యక్తి తొట్టంబేడు మండలం చొడవరం గ్రామానికి చెందిన సిద్దుపై కత్తితో దాడి చేసి గాయపరచి పరుగులు తీసాడు. సిద్దు రక్తస్రావంతో కూలబడ్డాడు. శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్టాండులో నిత్యం ఆసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయి. నిత్యం దొంగల సామ్రాజ్యంగా మారింది. మరి ఆర్‌టిసి సెక్యూరిటి ఏం చేస్తున్నారన్నది ప్రశ్నార్ధకంగా మారింది. శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్టాండులో రెండు టెర్మినల్స్ ఉన్నాయి. ఒకటి మఫ్‌షల్. గ్రామాలకు, సత్యవేడుమార్గంలో వెళ్ళు బస్సులు మరొకటి దూర ప్రాంతాలకు తిరుపతి, నెల్లూరు వైపు వెళ్ళు బస్సులు నిల్చు స్టాండ్. ఇక్కడ నిత్యం ప్రయాణీకులు చోరీలకు గురౌతున్నారు. ఇక్కడ బస్సులు ఎక్కడానికి వచ్చినప్రయాణీకులు బస్సు ఎక్కి బయలుదేరేవరకు ఏం జరుగుతుందో అని గుప్పెట్లో గుండెలు పెట్టుకున్నట్లు సాగుతున్నారు. బస్టాండు ఉండేది పట్టణ నడిబొడ్డులో ఈ ప్రాంతం కూత వేటు దూరంలో ఉన్న పోలీసు స్టేషన్ పరిధిలో లేదు. కిలో మీటర్ల దూరంలోని టూ టౌన్ స్టేషన్లో ఉంది, ఏదైనా సంఘటన జరిగితే పోలీసులు వచ్చే వరకు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఎవరైనా బిచ్చగాడు చనిపోతే పోలీసులు వచ్చే వరకు ఆ శవం అక్కడ కుళ్ళాల్సిందే. మరి ఆర్‌టిసి భద్రాతా సిబ్బంది ఏమైనట్లు? ఎన్నో సంఘటనలు జరుగుతున్నా ఆర్‌టిసి అధికారులకు చీమకుట్టినట్లుఅయినా లేదంటే ప్రయాణీకుల భద్రత పట్ల ఎంత శ్రద్ద ఉందో అర్ధమౌతుంది.

## జగనన్న సంక్షేమ పథకాలకు విశేష స్పందన

ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూదనరెడ్డి

ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్ ), ఆగస్టు 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జగనన్న సంక్షేమ పథకాలకు జనం నుంచి విశేష స్పందన వస్తుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తి మండలం మంగళపురి సచివాలయం పరిధిలోని శనగలమిట్ట, గోపాలకృష్ణాపురం కాలనీ, ఉడమల పాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇంకేం కోరుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అర్హత ఉండి ఏ ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందలేదంటే అధికారులను ఇంటికి పంపుతామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. రాష్ట్రంలో జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ది సాధ్యమౌతుందని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి అన్నారు. ఆయన గత మూడు రోజులుగా ఏర్పేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం ప్రకటించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రతి ఇంటింటి వద్ద మహిళలు హారతులిస్తూ స్వాగతం పలికారు. ప్రజలు పూల వర్షంతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని దీర్ఘకాలం తెలుగుదేశం పార్టీ ఒకే కుటుంబం పరిపాలించింది. కార్యక్రమాల్లో ఎంపిపి సంపూర్ణమ్మ, జడ్పీటిసి సుబ్బారెడ్డి, ఎంపిటిసి రాములమ్మ, సర్పంచ్ మనోహర్, కృష్ణయ్య, భాగ్యశ్రీ, సురేంద్రయాదవ్, మునిరాజయాదవ్, సుబ్రమణ్యంయాదవ్, పాండురంగయ్య యాదవ్, పెంచలయ్యయాదవ్, సుధాకర్‌రెడ్డి, రమేష్, వెంకటరామయ్య, లక్ష్మయ్య, రోశయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## దుర్యోధన దుశ్శాసన వధ

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్,), ఆగస్టు 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం ఉదయం నుంచి ఆలయ ఆవరణ భక్త జనంతో కిట కిట లాడింది. ఇక్కడ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు హాజరై పొంగళ్ళు పెట్టుకున్నారు. తరువాత అమ్మవారిని ఓ మైదానంలో ప్రతిష్టించి 'దుర్యోధన దుశ్శాసన వధ' కార్యక్రమాలు నిర్వహించారు. మహాభారతంలోని ఘట్టాలను రంగస్థల కళాకారులు ఎంతో ఆసక్తికరంగా భక్తులు తిలకించే రీతిలో ప్రదర్శించారు. ఆవరణలో భీమసేనుడు దుర్యోధనుని వధించే సీన్‌లను ఎంతో చక్కగా ప్రదర్శించి ప్రజల మన్ననలను పొందారు. భారతం గురించి ఈ తరం జనానికి పెద్దగా అవగాహన లేదు. రంగస్థల కళాకారులతో తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమాల్లో కృష్ణుని పాత్రధారి భీమసేనునికి సైగలు చేయటం దుర్యోధనుని వధించే ఘట్టాలు చక్కగా ప్రదర్శించారు. దుర్యోధనుని రక్తంతో ద్రౌపదీదేవి అమ్మవారి సిగముడి వేయటం లాంటి ఘట్టాలు ఆకట్టుకున్నారు. తరువాత అమ్మవారు ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా అగ్నిగుండానికి నిప్పు రగిల్చటం జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి మ హిళా భక్తులు భారీ ఎత్తున హాజరై పొంగళ్ళు పెట్టుకున్నారు. నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహాకులు చేనేత కార్మిక సంఘ సభ్యులు ఎంసి బాబు, మాధవయ్య, మాజీ చైర్మెన్ అర్జున్ బాబు, దొరకృష్ణ, వడివేలు, నాగమురగప్ప, త్యాగరాజు, ఎంపిటిసి మునిరాజ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లారి కిరణ్‌ను కలసిన భాజాపా నేత మదన్

పుంగనూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :



నియోజకవర్గ భారతీయజనతా పార్టీ కన్వీనర్ గన్నా మదన్‌మోహన్‌బాబు అధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం బిజెపి జాతీయ కార్యదర్శి, మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలికిరిలో కలిశారు. పుంగనూరులో బిజెపి పార్టీకు ఉన్న ఓటుబ్యాంకుతో పాటూ ఇటీవల దశాబ్దం వ్యవధిలో భాజాపాకు పెరిగిన మద్దతుదారులు, నియోజకవర్గంలో పార్టీ చేస్తున్న కార్యక్రమాలను ఆయన నల్లారికి వివరించారు. ఏబివిపి నాయకుడు జిఆర్ విజయశంకర్, భాజాపా రాష్ట్రకౌన్సిలర్ సిఎస్. రాజారెడ్డి, టివిఎస్ షోరూం అధినేత, సీనియర్ నాయకుడు వెంకటప్రసాద్‌బాబుతో పాటూ పలువురు పార్టీనాయకులు నల్లారికిరణ్‌కుమార్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా వారు పుంగనూరులో పార్టీ ఉన్నతికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏవి సుబ్బారెడ్డి, కార్యదర్శి పులినరేంద్రల సారథ్యంలో రాజంపేట జిల్లా పరిధిలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లికారాణి, జిల్లాకార్యదర్శి నానబాలకుమార్, ఎస్సీ మోర్చా నర్సింహులు, కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు విశ్వనాధనాయుడు, మండల అధ్యక్షుడు మఠంబాబు, ఆదినారాయణ, రామ్మూర్తి, చిన్నికిషోర్, నర్సింహులు, పురుషోత్తం, అయూబ్, శంకర్, నరేంద్ర, చంద్రయ్య, రామమూర్తి, యుంగంధర్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళలను కాపాడుకోవాలి

–టిటిడి మాజీ పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్

తిరుపతిరూరల్, ఆగష్టు27 ప్రభాతవార్త:



జనపద కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని టిటిడి మాజీ పాలకమండలి సభ్యు లు పోకల అశోక్ కుమార్ అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జానపద గీతాలాపనలో పాల్గొన్న కళాకారులను పోకల అశోక్‌కుమార్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పోకల మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలలో జానపద నాటకాలు, నృత్యాలు ప్రజలను బాగా ఆకట్టుకోవడమే గాక, వారికి అర్ధమయ్యే విధంగా సందేశాలతో పాటు వినోదాన్ని పంచి పెట్టేవని పేర్కొన్నారు. కాలానుగుణంగా కళాకారులను ప్రోత్స హించేవారు లేకపోవడం జానపద కళలు మరుగునపడుతున్నాయన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవడం మన ధర్మం అని, అందుకే వీరికి మనం ప్రోత్సాహం అందించాలన్నారు. అంతరిస్తున్న కళలను పునర్దురించాల్సి నబాధ్యతఅందరిపైఉందన్నార ఎస్వీయు పాలక మండలి సభ్యులు సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

– నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కలికిరి నారాయణస్వామి

వెదురుకుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త :



గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కలికిరి నారాయణస్వామి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందుకూరి హుమేష్ అధ్యక్షతన ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సమర్దులైన కార్యకర్తలను గుర్తించి ఆయా విభాగాలకు అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న భారతీయ జనతా పార్టీ, వైసీపీ ప్రభుత్వాలను గద్దెదింపడం ఖాయమన్నారు. జీడీ.నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ సోడం నరసింహులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి మరీ నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతున్నాయని అన్నారు. కేంద్రం పెట్రోలు, డిజల్, గ్యాస్ ధరలు పెంచితే, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచుతూ పోతుందన్నారు. ఇలాగే కొనసాగితే ప్రజలు ఎన్నికల్లో తగినరీతిలో బుద్దిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జీడీ.నెల్లూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు పోటుగారి భాస్కర్, డి.కన్నన్, ఏసీసీ కార్యదర్శి ఏపి పరదేశి, కార్యకర్తలు ఎన్.సుబ్రమణ్యం రెడ్డి, మునిక్రిష్ణ రెడ్డి, దావూద్ భాషా, ధనశేఖర్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పరిశీలనలో ఆర్డీఓ

శానంబట్ల, తొండవాడలో విచారణ

చంద్రగిరి, ఆగస్టు 27 ప్రభాతవార్త:



ఓటరు జాబితాలో మరణించిన వారి వివరాలను ఆర్డీఓ కనకనరసారెడ్డి స్వయంగా పరిశీలించారు. మండల పరిధిలోని శానంబట్ల, తొండవాడ పంచాయతీలలో ఆదివారం ఆయన ఇంటింటికి వెళ్ళి కుటుంబంలోని ఓటర్ల వివరాలను స్వయంగా అడిగితెలుసుకున్నారు. గతంలో ఓటరు జాబితా పరిశీలనకు విచ్చేసిన ఆయన డెత్‌లు, వివాహితుల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి తొలగించాలని సూచించారు. ఇదే అంశంపై ఆదివారం జరిగిన ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని వ్యక్తుల వివరాలు, ఇక్కడ నివశిస్తున్న వారి ఓట్లకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఇందులో ఊరువిడిచి వెళ్ళిన వారు, ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ నివశిస్తున్న వారి ఓట్లను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా తమ ఓటు జాబితాలో వున్నదా లేదా ఓటర్లు సైతం తనిఖీ చేసుకోవాలన్నారు. అదేవిధంగా తమ కుటుంబ సభ్యులలో మరణించిన వారి వివరాలను తెలియజేసి స్వచ్చంధంగా ఓటును తొలగించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. మీ ప్రాంతాలలోని చిరునామాతో ఎవరైనా ఇక్కడ ఓటుహక్కు తీసుకున్నారా గమనించాలన్నారు. బూత్‌లు మారిపోయినట్లయితే తగిన డాక్యుమెంట్స్ అందజేసి మీ వార్డుకు ఓటును మార్చుకోవాలన్నారు. ఉన్నదే తక్కువ సమయం ప్రతి ఒక్కరూ డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో ప్రమాణాలు పాటించి త్వరితగతిన జాబితా రూపొందించడానికి కృషి చేయాలన్నారు. వెరిఫికేషన్‌లో ఎటువంటి పొరబాట్లకు అవకాశం లేకుండా డబుల్ ఎంట్రీలు, డెత్ ఓటర్లను తొలగించాలన్నారు. కొత్త ఓటరు నమోదు పారదర్శకంగా జరగాలన్నారు. వెరిఫికేషన్‌లో ఎటువంటి అనుమానాలు తలెత్తినా మీకు సమీపంలో గల అధికారుల దృష్టికి తీసుకెళ్ళి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మోహన్ రెడ్డి, విఆర్ఓ మునస్వామి, విఆర్ఏ మధు, తదితరులు పాల్గొన్నారు.

## నగరి షిరిడిసాయి దివ్యధామంలో బహిరంగ సభ

నగరి, ఆగస్టు 27 ప్రభాతవార్త:

నగరి షిరిడీ సాయి దివ్యధామం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక అందంగా ముస్తాబైంది. జిల్లా వ్యాప్తంగా వచ్చే ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూర్చునేందుకు వీలుగా అధికారులుసర్వంసిద్ధంచేశారు. ద్విచక్రవాహనాలు, పెద్ద వాహనాల పార్కింగ్‌కు స్థలాలను కేటాయించారు.

## అన్నదానం

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్,), ఆగస్టు 27 ప్రభాతవార్త



మండలంలోని పాపానాయుడుపేటలో జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్స వాల్లో భాగంగా ఆదివారం భక్త జనులతో కిట కిట లాడింది. ఎటు చూసినా భక్త జనమే కనబడ్డారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సామాజిక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. మేకలత్తూరు జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. నగరివీధి వద్ద వెలసి ఉన్న వినాయక, సీతారాముల ఆలయం వద్ద సుమారు వెయ్యిమందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమాలు వారు మూడు రోజుల పాటు నిర్వహించి తమ సేవా గుణాన్ని ప్రదర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గోవిందస్వామి, దామోదరం, రామకృష్ణ, మురళి, రాజా, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అర్జున్‌బాబు వడివేలు, దొరకృష్ణ, నాగమురుగప్పా, తంబా హరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రోత్సవాలకు ఆహ్వానం

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రారంభమయ్యే పవిత్రోత్స వాలకు హాజరు కావాలని ఆలయ నిర్వాహాకులు గ్రామ పెద్దలు ఆదివారం టిటిడి బోర్డు చైర్మెన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డిని ఆహ్వానించారు. గ్రామ పెద్దలు శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, డాక్టర్ నారాయణరెడ్డి, హరికృష్ణారెడ్డి, దొరబాబు కేశవులు రెడ్డి, పద్మనాభరెడ్డిలు ఆలయ ఇన్సె పెక్టర్ రవిరెడ్డిలు కలసి కరుణాకర్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని దుశ్శాలువతో సత్కరించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## శివయ్య సేవలో కర్నాటక ప్రధాన కార్యదర్శి

శ్రీకాళహస్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీ కాళ హ స్తీ శ్వ రా ల య ా ని కి తమిళనాడు, కర్నాటకల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. ఈ నేపధ్యంలో కర్నాటక నుంచి వచ్చే అతిధులకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రత్యేక ఆతిధ్యం ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం కర్నాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వందితాశర్మ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చారు. వారికి పరిపాలనా భవనం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులు మేళ తాళాలతో ఇఓ సాగర్‌బాబు సారధ్యంలో స్వాగతం ఏర్పాటు చేసారు.

**ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన కర్నాటక ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వందితాశర్మ శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డితో తాము కాలసర్పదోష పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే ఎంఎల్‌ఏ ఇఓ సాగర్‌బాబును ఆదేశించగా ఆయన ఎఇఓ సతీష్‌మాలిక్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్సె పెక్టర్ హరియాదవ్‌లు సహస్రలింగేశ్వరుని వద్ద ప్రత్యేకంగా వేదపండితులను ఏర్పాటు చేసారు. వారు పూజలు జరిపించారు. తరువాత అంతరాలయ దర్శనం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## డాక్యుమెంట్ రైటర్ బుజ్జి ఇంట విషాధం

చంద్రగిరి, ఆగస్టు 27 ప్రభాతవార్త:



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి, డాక్యుమెంట్ రైటర్ (బుజ్జి) సి.ఎం.కేశవులు ఇంట విషాధం నెలకొన్నది. స్థానిక కొత్తపేటకు చెందిన బుజ్జి మండలంలో డాక్యుమెంట్ రైటర్‌గా సుపరిచితుడు. కాగా రాష్ట్ర స్థాయిలో రైటర్ల సంఘంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. కొంతకాలంగా తన సతీమణి సి.ఉష మునికేశవులు తీవ్ర అనారోగ్యంతో భాధపడుతున్నారు. ఉష వేలూరు సిఎంసిలో చికిత్సను అందుకునే స్థితి నుండి ఆమె పరిస్థితి మరింత విషమించడంతో శనివారం ఆర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. సమాచారం అందుకున్న ఎంఎల్‌ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇక్కడికి చేరుకుని ఉష భౌతికాయంపై పుష్పగుచ్చం వుంచి నివాళులర్పించారు. ప్రజా ప్రతినిధులు, మిత్రులు, అభిమానులు, బంధువులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆమెకు నివాళులర్పించారు.

# తిరుపతి డివిజన్

## మాన్‌కి బాత్‌లో ప్రధానమంత్రి ప్రసంగం ఆలోచనత్మకంగా ఉంటుంది



బిజెపి నాయకులు గుండాల గోపినాథ్ రెడ్డి

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 27, ప్రభాతవార్త

మాన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి ప్రసంగం ఆలోచనత్మకంగా ఉంటుందని బిజెపి నాయకులు గుండాల గోపినాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి నెల చివరి ఆదివారం దూరదర్శన్‌లో ప్రసారమయ్యే మాన్‌కీ బాత్ కార్యక్రమాన్ని, బిజెపి తూర్పుమండల గంగమ్మ గుడి శక్తి కేంద్ర ఇంచార్జ్ గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా గుండాల గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించడం, ప్రజల జీవన ప్రమాణాలు, వివిధ ప్రదేశాల ప్రాముఖ్యతలు, వ్యక్తుల సంస్కరణలు, దేశ ప్రగతి, ఆయా రంగాల్లో విజేతల చరిత్రలో పాటు ప్రతి మనిషి ఆలోచించే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసి ప్రసంగం ఎంతో గొప్పగా ఉంటుందని ఆయన తెలిపారు. నేటి ప్రసంగంలో చంద్రయాన్ 3 సక్సెస్ గురించి, శాస్త్రవేత్తలను అభినందిస్తూ చేసిన ప్రసంగంతో పాటు, జాతీయ జెండా పండుగ గురించి ప్రస్తావించారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్‌ల అధ్యక్షులు బాబు, ప్రసాద్, కళ్యాణి, రమణ, చంద్రలతో పాటు గంగమ్మ గుడి శక్తి కేంద్ర ఇన్చార్జి పరిధిలోని ముఖ్య నాయకులు సుబ్రమణ్యం రెడ్డి, టీచర్ తిరుమలయ్య, అక్కిపల్లి మునికృష్ణ, జయంతికుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడా ఎంపిక

తిరుపతి (క్రీడ), ఆగస్టు 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ సూచనల మేరకు జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడా ఎంపికలను ఈ నెల 29వ తేది మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు చీఫ్ కోచ్ సయ్యద్ సాహెబ్ తెలిపారు. తిరుపతిలో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు 29వ తేది మంగళవారం 5 గంటలకు చెస్, బ్యాడ్మింటన్, టెన్నిస్, క్యారమ్స్, స్విమ్మింగ్, యోగా, రిజలింగ్, బాడి బిల్డింగ్, 30వ తేది ఉదయం 8 గంటలకు ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ నందు హాకీ, ఫుట్ బాల్, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు ఖోఖో, కబడ్డీ, బాస్కెట్ బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రికెట్, వెయిట్ లిఫ్టింగ్ ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యోగస్తులు పైన తెలిపిన తేదీలలో జిల్లా స్థాయి ఎంపికలలో పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాలకు చీఫ్ కోచ్ సయ్యద్ సాహెబ్ 9542034270, 9177796469 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## దేశ నిర్మాతలు గురువులు

మిషన్ 2047పై కార్యశాల

తిరుపతి (క్రీడ), ఆగస్టు 27, ప్రభాతవార్త



దేశం స్వాతంత్ర్యం సిద్ధించి 2047 సంవత్స లకు 100 వసంతాలను నింపుకోనున్న ఈ నెల 24 సంవత్సరాల సమయంలో 2047 నాటికి స్వాతంత్ర్య దేశ నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర ఏమిటి? ఎలా ఉండాలి? అనే ఉద్దేశంతో టీచర్స్ యాజ్ నేషనల్ బిల్డర్స్ మిషన్ 2047 పైన వివేకానంద కేంద్ర, కన్యాకుమారి వారి తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఈసీఈ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్‌లో తిరుపతి ప్రాంత డిగ్రీ, విశ్వవిద్యాలయాలు అధ్యాపకులకు కార్యశాల నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి చాప్టర్ ప్రముఖ్ డాక్టర్ హరికృష్ణ పాకనాటి, ఆయుర్వేధిక్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్, తెలుగు ప్రాంత సహ ప్రముఖ్ మారుతి మోహన్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువ విద్యార్థులకు విషయ బోధనతోపాటు క్రమశిక్షణ జీవితం, నైతిక బాధ్యత, సామాజిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానం, మానవ బంధాలు, క్రీడ పరిజ్ఞానం, ఆరోగ్య, మానసిక ఆరోగ్య పరిజ్ఞానం, పర్యావరణ పరిజ్ఞానం పై అవగాహన కలిగించాలని కోరారు. వీటికి తల్లిదండ్రుల సహకారం ఉండాలని, దీనికి నెలకు ఒకసారి వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా సమాజంలో ప్రజలు, ప్రభుత్వం గురువులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గురువుల నుంచి తయారయ్యే అధికారులు డాక్టర్లు, ఇంజనీర్లు, వ్యాపారస్తులు తదితరులు వారికి సంఘం ఇచ్చే గౌరవం, ప్రభుత్వం కల్పించే ఆర్థిక సౌకర్యాలు గురువులకు లభించడం లేదని, ఈ విధానం దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదని, దీనిని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజలపై ఉందన్నారు. అనంతరం దేశ అభివృద్ధికి అధ్యాపకులు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అనే అంశాలపై కూడా శిక్షణ ఇచ్చారు. విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా శిక్షణ, పోటీలలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య మాధవ నాయుడు, డా. విజయభాస్కర్ రెడ్డి, అబాకస్ రామకృష్ణారెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేంద్రా రెడ్డి, తిరుపతి ప్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయంలో 3వ వార్షికోత్సవ వేడుకలు

నారాయణవనం, ఆగస్టు 27 ప్రభాతవార్త :



మండలంలోని పాలమంగళం ఉత్తరపు కండ్రిగ గ్రామంలో వెలసిన శ్రీ సాయిబాబా 3వ వార్షికోత్స వ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం 8గంటలకు నిత్య ప్రార్థన, పారాయణ, 8.30గంటలకు సాయినామ సంకీర్తనలు, మధ్యాహ్నం 12.30గంటలకు బాబా ప్రసాదం వినియోగం(అన్నదానం), 2గంటలకు గురూజీ వీడియో ప్రదర్శన, సాయిబాబా, రాత్రి 7గంటలకు సాయినాధుని చిత్రపటము గ్రామ వీధుల్లో ఊరేగించారు. రాత్రి 7.30గంటలకు హారతి, బాబా ప్రసాదం వినియోగంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయాన్ని పచ్చని మామిడి ఆకులు, అరటిగెలలు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఆలయం ఎదట చలువపందేళ్లతో అలంకరించారు. సాయినాధుని ఊరేగింపులో చిన్నారుల కోలాటం మరింత ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె సాయిరవికుమార్, గ్రామస్తులు, ఉత్స వ కమిటీ సభ్యులు అందరు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు సూక్ష్మ దర్శినులు వితరణ

నారాయణవనం, ఆగస్టు 27 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాలలో 1990–91 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు 50వేల రూపాయాల విలువ చేసే సూక్ష్మ దర్శినులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు. సైన్స్ ల్యాబ్‌లో సూక్ష్మ దర్శినుల ప్రయోగం పరికరాలను వినియోగించుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు సన్మానించారు.

## పుత్తూరు ద్రౌపదీ దేవి బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

పుత్తూరురూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:

పుత్తూరు ద్రౌపదీదేవి బ్రహ్మోత్స వాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ మూడు రోజుల పాటు విశిష్ట సేవలను పుత్తూరు డీఎస్పీ ప్రత్యేకంగా విద్యార్థుల సేవలను అభినందించారు. పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కౌట్ మాస్టర్ వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు 25,26,27 తేదీల్లో ద్రౌపదీదేవి బ్రహ్మోత్స వాలల్లో 200 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలను అందించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని లైన్ క్యూ లైన్‌లను క్రమబద్ధీకరిస్తూ తోపులాట, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు సౌకర్యంగాను సహాయ సహకారం అందిస్తూ వారికి తాగునీరు అందిస్తూ మొదటి రోజు అర్జునుడు, తపస్మాన్ వరపడి ఉన్న వాళ్ళకి బందోబస్తు ఇవ్వడం జరిగింది. అలాగే రెండో రోజు రథోత్స వానికి ఇరువైపులా భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తూ రథం ముందు జన సందోహాన్ని క్రమబద్ధీకరిస్తూ రధాన్ని లాగుతున్న వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా విశిష్ట సేవలు అందించారు. అలాగే మూడో రోజు అగ్నిగుండ ప్రవేశానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారిని క్యూలైన్‌లో సరైన విధంగా వెళ్లే విధంగా వారికి సహాయసహకారాలు అందించారు. పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేకంగా విద్యార్థులు సేవలను అభినందిస్తూ వారి యొక్క సేవలను చాలా విలువైనదని తెలియపరచారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ వెంకటేశ్వరులు, జయదేవ్, గైడ్ కెప్టెన్ రోజా, రేంజర్ లీడర్ భువనేశ్వరి, శైలజ, ఎం.ఎం.రమ్య, రిషిక, గైడ్స్ లీడర్ యువశ్రీ, జ్యోష్ణ, సాయి ప్రసన్న, ఓవర్స్ నరసింహులు, హేమాద్రి, చైతన్య, ప్రసన్నతదితరజడ్పీ హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

పుత్తూరురూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:

రేపు మంగళవారం ఉదయం 10.30 గంటలకు పుత్తూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మునివేలు, ఎంపీడీవో ఇందిరమ్మ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల ప్రజాప్రతినిధులు తమ నివేదికలతో తప్పక హాజరు కావాలని వారు తెలిపారు. హాజరు కాని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# దేవుని ఆశీస్సులతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలి

## -విశ్రాంత జస్టీస్ రమణకు భూమన శుభాకాంక్షలు



తిరుమల,ఆగస్టు 27(ప్రభాతవార్తప్రతినిధి:

సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధానన్యాయమూర్తి జస్టీస్ ఎన్‌వి రమణ దంపతులు ఆదివారం తిరుపతికి విచ్చేశారు. జస్టీస్ రమణ పుట్టినరోజు పురస్కరించుకుని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి కేక్‌కట్ చేసి పంచిపెట్టారు.

# సూళ్లూరుపేట వాసికి సేవా పురస్కారం



సూళ్లూరుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త

సూళ్లూరుపేటకు చెందిన మెగాస్టార్ చిరంజీవి సేవాసంఘం అధ్యక్షులు మాబాషాకు జాతీయ సేవారత్న పురస్కారం లభించింది. ఆదివారం గుంటూరులోని ఆంధ్రా క్రిస్టియన్ కాలేజిలో నిర్వహించిన అఖిల భారత ఎన్‌జిఓ సంక్షేమ సంఘం ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని మాబాషాకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాబాషా మాట్లాడుతూ ఈ పురస్కారం అందడం తనకు సమాజ సేవలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. తాము చిరంజీవి సేవాసంఘం ద్వారా చేపడుతున్న రక్తదాన శిబిరాలు, ఇతర సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, ఈ స్పందన చూసి మరింతగా సేవ చేయాలన్న లక్ష్యం తమ సేవాసంఘం మీద ఉందన్నారు. ఈ పురస్కారాన్ని అందుకోవడంలో తమకు సహకరించిన చిరంజీవి సేవాసంఘం కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటామన్నారు. పురస్కారం అందజేసిన ఎన్‌జిఓ సంక్షేమ సంఘం ఫౌండేషన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రేపు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కుప్పం రాక



కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త

తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మంగళవారం కుప్పంలో పర్యటించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆ రోజు ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో కుప్పం ప్రజల కోసం ఏర్పాటుచేసిన మొబైల్ క్లినిక్ వ్యాన్ (ఆరోగ్యరథం)ను ప్రారంభిసా_రని అలాగే కుప్పం ప్యాలస్ రోడ్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున క్లినిక్‌ను సైతం ప్రారంభిస్తారని సమాచారం. అయితే పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

# చైర్మన్ కరుణాకర్ రెడ్డిని కలిసిన నాగసత్యం



తిరుమల,ఆగస్టు 27(ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి పాలకమండలిలో సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేసిన నెరసు నాగసత్యం ఆదివారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. గౌరవపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు.

# దేవుడిచ్చిన అదృష్టం

## -యానాదయ్యను కలసిన పవన్



తిరుమల,ఆగస్టు 27(ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి పాలకమండలి సభ్యుడుగా నియమితులైన నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సిద్దవటం యానాదయ్యని ఆదివారం టిటిడి ఉద్యోగుల సంఘం నాయకులు వంకీపురం పవన్ కలిశారు. విజయవాడలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారి సేవలో మాజీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి



తిరుచానూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మ వారిని ఆదివారం మాజీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి ఎన్వి రమణ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శిం చుకున్నారు. వారికి ఆలయం వద్ద టిటిడి జేఈఓ వీరబ్ర హ్మం, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈఎస్ఓ శైలేంద్ర బాబు, సూప రింటెండెంట్ మధుసూధన్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

# నేటి పోలీస్ స్పందన రద్దు

చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ స్పందన ఈ వారం రద్దు చేసినట్లు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం నగరిలో పర్యటించనుండటంతో పోలీసు అధికారులు విధుల నిర్వహణలో బిజీగా వుండటంతో ఈ వారం స్పందన కార్యక్రమంను రద్దు చేసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

# హెలిప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు, కలెక్టర్

నగరి, ఆగస్టు 27 ప్రభాతవార్త:

విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి పలు సంస్కరణలు చేపట్టి విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నేడు జగనన్న విద్యా దీవెన ఏప్రిల్, జూన్ 2023 త్రైమాసిక లబ్ధిని రాష్ట్ర వ్యాప్తంగా చిత్తూరు జిల్లా నగరి నుంచి లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆదివారం బహిరంగ సభ, హెలిప్యాడ్ వద్ద శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి రోజా, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ముఖ్యమంత్రి పర్యటనల ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్సీ రఘురాం, జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డిలతో కలసి పరిశీలించారు. వీరితో పాటు ఎమ్మెల్సీ భరత్, తంబళ్ళపల్లి, సత్యవేడు శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఆదిమూలం, డీఆర్‌వో ఎన్.రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి



జగన్మోహన్‌రెడ్డి నేడు సోమవారం నగరి నుంచి జగనన్న విద్యాదీవెన ఏప్రిల్, జూన్ 2023 త్రై మాసికానికి సంబంధించి ఫీజు రీయంబర్స్ ను విడుదల చేసే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని మంత్రులు, శాసన సభ్యులు, ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని విజయవంతానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నియోజకవర్గ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతుందని తెలిపారు. ఎన్నికల హామీలను 99 శాతం పూర్తి చేశామని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగాప్రభుత్వం అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు తదితర కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీఈవో ప్రభాకర్‌రెడ్డి, డీపీవో లక్ష్మి, డీపీఎంవో షణ్ముగం, నగరి, కుప్పం ఆర్డీవోలు సృజన, శివయ్య, నగరి తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేవస్థానం ఆర్చిల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించుకోండి!

## దొంగేదొంగా దొంగ అన్న చందంలా . . . దేవస్థానం చైర్మెన్ ప్రకటన



రామసేతువంతెన వద్ద ఏర్పాటుచేసిన ఆర్చీ వాలిపోయిన ఫ్లెక్సీ

శ్రీకాళహస్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్టను, ప్రాధాన్యతనుకాపాడేవిధంగా చర్యలు తీసుకుంటామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటన జారి చేసారు. ఎక్కడైతే ఫ్లెక్సీలు, బ్యానర్లకు సంబంధించి తొలగింపుకు చైర్మెన్ సూచించారో ఆ ప్రాంతాల్లో అంతా అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లే దర్శనమిస్తాయి. చైర్మెన్ ప్రకటన గమనిస్తే 'దొంగే దొంగా దొంగ' అని కేకలు పెట్టినట్లుందని చెప్పవచ్చు.చైర్మెన్ ప్రకటన గమనిస్తే తమ నాయకులకు సూచించి తొలగించి తరువాత ప్రకటన చేస్తే బాగుండు నని భావిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానం అభివృద్ధిలో భాగంగా భక్తులను ఆకర్షించే విధంగా కూడళ్ళులో అనగా ఎపిసీడ్స్ సర్కిల్, పొన్నాలమ్మగుడి వద్ద, కుమారస్వామి తిప్ప, ఊరందూరు రోడ్డు,నంది సర్కిల్ వద్ద దేవస్థానం ఉనికిని చెబుతూ నిర్మించారు. అయితే ఇక్కడ దేవస్థానం ప్రాధాన్యతను తుంగలో తొక్కి రాజకీయ బ్యానర్లు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం వల్ల దేవస్థానంఅర్చిల శోభ కోల్పోతుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు.భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా విమర్శలున్నాయన్నారు.శ్రీకాళహస్తి పట్టణంలోని ఉన్న అన్ని రాజకీయ పార్టీలు దేవస్థానం విశిష్టతను దృష్టిలో పెట్టుకొని కూడళ్ళులో ఏర్పాటుచేసుకున్న బ్యానర్లు,ఫ్లెక్సీలను తొలగించి సహాకరించాలని చైర్మెన్ ప్రకటన జారి చేసారు.

**గతంలో నాలుగుమాడావీధుల్లో నిషేధం:**

శ్రీకాళహస్తీశ్వరాలయం ధార్మికతత్వంను దృష్టిలో పెట్టుకొని గతంలో పరిపాలించిన వారు నాలుగుమాడావీధుల్లో బ్యానర్లు, ఫ్లెక్సీలను నిషేధించారు. అమలు చేసారు.ఆచరించారు. ఎంతో ప్రశాంతంగా ఉండేది. గత కొంత కాలంగా ఏ మంత్రి వచ్చినా అతిధి వచ్చినా సన్నిధివీధి,పొన్నాలమ్మ గుడివీధి నుంచి నాలుగవ గేటు వరకు ఫ్లెక్సీల పందిళ్ళు వేస్తున్నారు.గతంలో మున్సిపాలిటి, దేవస్థానం సంయుక్తంగా చర్యలు తీసుకునే వారు.కానీ నేడు ఈ వాతావరణం లేదు. ఎవరికి వారే అన్నట్లుమారింది. అధికారులు ఏక పక్షంగా ఫ్లెక్సీలు తొలగింపుపై రగడ చోటు చేసుకుంది.

# భక్తి శ్రద్దలతో పేట అగ్నిగుండ ప్రవేశం

## కన్నుల పండువగా ఉత్సవాలు



ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),ఆగస్టు 27 ప్రభాతవార్త

పాపానాయుడుపేటలో జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి భక్తిశ్రద్దలతో అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. పది రోజులుగా ఇక్కడ బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగు తున్నాయి. ఆదివారం రాత్రి ఆలయంలో ద్రౌపదీ అమ్మవారిని చక్కగా అలంకరించారు.మేళ తాళాలుమంగళవాయిద్యాలతో అమ్మవారిని అగ్నిగుండ వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఆలయ నిర్వాహ కులు,అర్చకులు నాయకులు హాజరు కాగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు.అమ్మవారి వడిలో నిప్పు కణికలను కట్టారు. హారతులిచ్చారు. భక్తులు భక్తి శ్రద్దలతో భగవన్నామస్మరణ చేస్తుండగా బ్రహ్మోత్స వాలకు ప్రత్యేకంగా నియమించిన రాజేష్‌శర్మ, నిత్యపూజారి రవితేజలు పూజారులు పూజలు జరిపారు. పోతురాజును వీరయ్య మోసుకురాగా అగ్నిగుండానికి బలి ఇచ్చిన తరువాత పూజారి పూల చెండును నిప్పుల్లో వేసుకుంటూ అగ్నిగుండ ప్రవేశం జరిపారు.కార్యక్రమాల్లో సంఘ సభ్యులు ఎంసి బాబు,మాధ వయ్య, మాజీ చైర్మెన్ అర్జున్ బాబు,దొరకృష్ణ, వడివేలు, నాగమురగప్ప,త్యాగరాజు,ఎంపిటిసి మునిరాజ,రోశయ్య తదితరులు పర్యవేక్షించారు. ఉత్సవాలకు ముఖ్యఅతిధులుగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మండల ఇన్‌చార్జి గున్నేరికిషోర్‌రెడ్డి,ఎంఎల్‌సి రష్ అధినేత సిపాయి సుబ్రమణ్యంలు హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి భూమన్

## 'మూడు తరాల మనిషి భూమన్'పై ప్రశంసల జల్లు

## -భూమన్ ఆదర్శప్రాయుడన్న టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి



తిరుపతిరూరల్, ఆగస్టు27 ప్రభాతవార్త:

భూమన్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని పలువురు ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపించారు. సమాజ హితం కోసం అనేక ఉద్యమాలు చేసిన గొప్ప సంస్కర్తగా భూమన్‌ను అభివర్ణించారు. మూడు తరాల మనిషి భూమన్....పుస్తక ఆవిష్కరణ సభ ఆదివారం స్థానిక ఎస్ ఆర్ కన్‌వెన్షన్ హాలులో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో జరిగింది. భూమన్‌కు ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన టిటిడి ఛైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే 'మానవ వికాస వేదిక' గౌరవ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి సభనుద్దేశించి మాట్లాడారు. సామాన్య ప్రజల కోసం భూమన్ తిరుపతి వేదికగా అనేక ఉద్యమాలు మొదలు పెట్టి రాష్ట్రమంతా అల్లుకుపోయారని కొనియాడారు. తమ జీవన గమనాన్ని మార్చినవారిలో త్రిపురనేని, భూమన్ ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా గుండె నిబ్బరంగా ఉండాలన్న విషయాన్ని తన అన్న భూమన్ ద్వారా స్ఫూర్తి పొందానని తెలిపారు. తాము విప్లవ రాజకీయాల నుంచి ఉద్భవించిన వారమన్నారు. అందుచేత తను నాస్తికుడని, క్రైస్తవుడంటూ దురుద్దేశంతో....రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తూ మాట్లాడుతున్న వారి మాటలకు భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తిలేదని భూమన హెచ్చరించారు. టిటిడి ఛైర్మెన్‌గా గతంలోను అనేక కార్యక్రమాలను నిర్వహించాలని గుర్తు చేసారు. ప్రస్తుత ఎస్వీబిసి తన ఆలోచనల నుంచే ఉద్భవించిందన్నారు. కళ్యాణ మస్తు ద్వారా పెళ్లిళ్ళు నిర్వహించింది తనే విషయాన్ని గుర్తు చేసారు. తిరుపతిలో వేద విశ్వవిద్యాలయాన్ని స్థాపించడంలో తను కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ భూమన్‌తో తనకు 20 ఏళ్లకుపైగా ప్రత్యక్ష సంబంధ బాంధవ్యాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు భూమన్ చేపట్టిన ఉద్యమాలు తన మదిలో ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని పుస్తకాలను సమాజానికి అందుబాటులో ఉంచాలన్న సంకల్పంతో...శ్వేత డైరెక్టర్‌గా డిజిటల్ లైబ్రరీగా మార్చడం...భూమన్ ముందు చూపునకు నిదర్శనమని తెలిపారు. భక్తుల భక్తి విశ్వాసాలను దెబ్బతినేలాగా టిటిడి మీద, ఛైర్మెన్ మీద, తన మీద సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తగదని విజ్ఞప్తి చేసారు. నాలుగు సంవత్సరాలలో టిటిడి చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన వీడియోను వచ్చే నెలలో మహతి ఆడిటోరియంలో ప్రదర్శించనున్నట్లు ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన అమరరాజా సంస్థల అధినేత గల్లా రామచంద్రనాయుడు మాట్లాడుతూ భూమన్ పుస్తకాల పురుగుగా అభివర్ణించారు. భూమన సోదర ద్వయం చిన్నతనం నుంచే సమాజ హితం కోరుకునే స్వభావాన్ని అలవరుచుకున్నారని తెలిపారు. ఈ సభకు అధ్యక్షత వహించిన జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ భూమన సోదర్లు ఎంతో ముందు చూపు కలిగిన గొప్ప వ్యక్తులని ప్రశంసించారు. డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయంలో తాను ప్రెస్ అకాడమీ ఛైర్మెన్‌గా, భూమన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మెన్‌గా పని చేసినట్లు గుర్తు చేసారు. ఆత్మీయ అతిధిగా విచ్చేసిన సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాష్ మాట్లాడుతూ సమాజహితం కోసం పని చేసే వ్యక్తిగా భూమన్ అందరికి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. 'మూడు తరాల మనిషి పుస్తక రచయిత, సన్మాన గ్రహీత భూమన్ మాట్లాడుతూ సామాజిక ఎదుగుదల కోసం తాను, తన తమ్ముడు భూమన కరుణాకర్‌రెడ్డి పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, మానవ వికాస వేదిక ప్రతినిధులు సాకం నాజరాజ, శైల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కనులవిందుగా భద్రకాళీ సమేత కల్యాణ వీరభద్రుని కల్యాణోత్సవ





రథంపై ఊరేగుతున్న వీరభద్రుడు, కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణవనం, ఆగస్టు 27 ప్రభాతవార్త :

మండలంకేంద్రంలోని నారాయణవనంలో ప్రసిద్ది చెందిన టిటిడి అనుబంధ ఆలయం భద్రకాళీ సమేత కల్యాణ వీరభద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవరోజు ఆదివారం పురవీధుల్లో రథంపై స్వామి, అమ్మవారిని అదిరోహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మేళతాళాలు, మ ంగళవాయిద్యాలు నడుమ స్వామివారు ఊరేగింపు సందర్భంగా అడుగడుగునా టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. అంతకుముందు ఆలయంలో శుద్ధి, నిత్యకైంకర్య పూజా కార్యక్రమాల అనంతరం వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. స్వామి, అమ ్మవారి ఊరేగింపు సందర్భంగా టిటిడి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కళాకారులు కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రాత్రి 7గంటలకు స్వామి అమ్మవారికి కనులవిందుగా కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయంలో అన్నమయ్య ప్రాజెక్టు ఆద్వర్యంలో సంకీర్తలు, హరికథలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ పార్థసారధి, సూపరిటెండెంట్ ఏకాంబరం, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, షరాబు శ్రీనివాసులు, అర్చకులు అయ్యప్ప, భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 22న వేనాడు దర్గా గంధ మహోత్సవం



తడ, ఆగస్టు 27, ప్రభాతవార్త

చారిత్రక ప్రసిద్ధి చెందిన తడ మండలం వేనాడు దీవిలోని దావూద్ షా వలి 28వ గంధ మహోత్సవం వచ్చే నెల 22న వైభవంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించి 16న సాయంత్రం నిషాన్ నిర్వహిస్తామని వే నాడు గ్రామస్థులు చెప్పారు. ఇక్కడ ఆసియా ఖండంలోనే 144 అడుగుల అతి పెద్ద పొడవైన సమాధి వుండి. అల్లా తాత సమాధిగా ఇక్కడ మత సామరస్యానికి నిదర్శనంగా భక్తులు దశాబ్దాలుగా మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ సారి కూడా గందోత్సవానికి పెద్ద సంఖ్యలో తరలి వస్తారని భావిస్తున్నారు.

# పుణ్యక్షేత్రం..తొండమనాడు పెరుమాళ్‌స్వామి

## - ప్రారంభమైన వెంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి 8కి.మీ దూరంలో టిటిడికి అనుబంధంగా వెలసియున్న శ్రీపెరుమాళ్‌స్వామి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. తొండమనాడు గ్రామం వద్ద ఉన్న ఈ ఆలయంలో వెంకటేశ్వర స్వామి ప్రశాంతంగా కూర్చుని ఉండటం గమనించదగ్గ విశేషం. స్థల పురాణ చరిత్రను గమనిస్తే పాండవ సంతతికి చెందిన కడపటి రాజెన సుదాముడు, నాగమాంబ దంపతులకు కాశి రాజు అనే కుమారుడు జన్మించాడు. సదాముడు ఓసారి అడవికి వేటకు వెళ్ళి అక్కడ కొలనులో జలకాలాడే నాగరాజు కుమార్తె సౌందర్యానికి ముగ్ధుడై వివాహమాడాలనుకున్నాడు. ఆమె కూడా అందుకు అంగీకరించడంతో గాంధర్వ వివాహం చేసుకొని ఆ అడవిలోనే ఒక పర్ణశాలను నిర్మించి చల్లదనం కోస దానిపై దొండతీగలను అల్లించి కాపురముంటారు. కొంత కాలానికి వీరికి ఓ మగ సంతానం కల్గుతుంది. నాగరాజు కుమార్తె ఆ బిడను నాగలోకానికి తీసుకెళ్ళి పెంచి పెద్దవాణ్ణి చేసి మీ వద్దకు పంపుతానని మీరు వెళ్ళి రాజ్యపాలనకెళ్ళమని సుదామునితో చెబుతుంది. సుదాముడు తన రాజ్యానికి తిరిగి వెళ్ళి రాజ్యపాలన చేస్తాడు. నాగరాజు కుమార్తె బిడ్డకు తండ్రి వద్ద విద్యాబుద్ధులు నేర్పస్తుంది, అన్నిరంగాల్లో ప్రావీణ్యంపొందిన తన బిడ్డను సుదాముని వద్దకు పంపాలనుకుంటుంది. సుదాముడు తమ కుమారున్ని గుర్తించడానికి వీలుగా అడవిలో పర్ణశాలపై పెంచిన దొండ తీగలను కుమారుని నడుముకి చుట్టి తండ్రి వద్దకు పంపుతుంది. నడుముకున్న దొండ తీగలను చూసి సుదామ చక్రవర్తి తన కొడుకుగా గుర్తిస్తాడు. దాంతో దొండమానడు అనే పేరు వచ్చింది. ఆ దొండమానుడే కాల క్రమేణా తొండమాన్ చక్రవర్తిగా ప్రసిద్ధి చెందాడు. సుదామ చక్రవర్తి మరణానంతరం తండ్రి ఆజ్ఞ ప్రకారం కాశిరాజ, తొంమాన్ చక్రవర్తులు రాజ్యాన్ని రెండు విభాలుగా విభజించి పాలించారు. కాశీరాజు తన తల్లినాగమాంబదేవి పేరుతో రాజ్యాన్ని పాలించాడు. తొండమాన్ చక్రవర్తి తాను పరిపాలించిన ప్రాంతానికి తొండమనాడు అను పేరుపెట్టాడు. అప్పట్లో దీని పరిధిలో గల 40 గ్రామాలను తొండమండలంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. తొండమాన్ చక్రవర్తి శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుడు. తన అన్న కాశీరాజు కుమార్తె పద్మావతి దేవిని శ్రీవారు పెండ్లాడదలిస్తే తొండమాన్ చక్రవర్తి వారి కళ్యాణం కోలహాపూర్‌లో వైభవంగా జరిపించినట్లు వెంకటేశ్వర పురాణ గాదజ చెబుతుంది. తిరుమలలోని శ్రీవారి ఆలయాన్ని తొండమాన్ చక్రవర్తి నిర్మించాడు. ఆయన ప్రతి రోజు తిరుమలకు వెళ్ళి శ్రీవారిని దర్శించుకోవడానికి స్వరంగ మార్గం ఏర్పాటు చేశాడు. కొంత ఆకానికి తొంమాన్ చక్రవర్తి వయస్సు మీదపడడంతో స్వామివారిని దర్శించటం కష్టమని స్వామికి తెలిపి ప్రతి రోజూ స్వామి దర్శించుకునేందుకు వీలుగా తన కోటలో వెలసేటటట్టు మాట తీసుకున్నాడు. అయితే స్వామి వారికి తిరుమలలోని ఆకాశగంగలో జరిపే అభిషేకం ప్రతీతి కావడంతో అందుకు తొండమానుడు సువిశాలమైన చెరువును తవ్వించి తిరుమలలోని ఆకాశగంగ, కపిలతీర్థం, ఇసుక కాలువల ద్వారా చెరువులోనికి చేరేటట్లు ఏర్పాటు చేశారు. చెరువు నుంచి కోట సమీపం వరకు ఒక ప్రత్యేక కాలువను త్రవ్వించి ఆకాశగంగతో స్వామి వారిని అభిషేకం ఏర్పాటు చేసేవారు. నేటికి స్వామివారికి అదే జలంతో అభిషకం జరగడం ఆనవాయితీగా మారింది.

### నేటి నుంచి పవిత్రోత్సవాలు..

తొండమనాడులోని టిటిడికి అనుబంధ ఆలయంగా వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం అంకురార్పణతో పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి.

ఫోటో-ఎస్‌కెహెచ్‌టి-6